| | |
|---|---|
| | **ANDHRA PRADESH STATE COUNCIL OF HIGHER EDUCATION** |

# Model Syllabus for General Telugu (I, II & III Semesters) in consonance with Curriculum framework w.e.f. AY 2025-26

## COURSE STRUCTURE

| Year | Semester | Course | Title of the Course | No. of Hrs /Week | No. of Credits |
|---|---|---|---|---|---|
| I | I | 1 | సాహితీ వసంతం | 4 | 4 |
| | II | 2 | సాహితి కుసుమాలు | 4 | 4 |
| II | III | 3 | సృజనాత్మక రచన | 4 | 4 |

**SEMESTER-III**

**COURSE 3:** సృజనాత్మక రచన

**Theory** | **Credits: 4** | **4 hrs/week**

- <u>అభ్యసన లక్ష్యాలు</u>

యూనిట్ల సంఖ్య 5

పీరియడ్ల సంఖ్య: 60

1. తెలుగు సాహిత్య అభ్యసన నైపుణ్యాలను, సృజనాత్మక నైపుణ్యాలుగా మార్చడం
   విద్యార్థులు భాషాతత్వాన్ని, భాష యొక్క ఆవశ్యకతను, భాష యొక్క ప్రాధాన్యాన్ని గుర్తింపజేయడం
   తెలుగుభాషాభివ్యక్తిలో కీలకమైన వాక్యాల ప్రాధాన్యాన్ని అవగాహన కలిగించడం
2. కవిత్వ నిర్మాణ పద్ధతులను తెలుసుకోవడం, వివిధ అంశాలపై కవితలను నిర్మింపజేయడం
3. కథా నిర్మాణ పద్ధతులను తెలుసుకోవడం, పలు అంశాలపై కథలను రచింపజేయడం
4. వ్యాస రచనలో మెలకువలను నేర్పించడం, వ్యాసరచనలను ప్రోత్సహించడం
5. పత్రికారచన, వ్యాఖ్యానరచనలలోని మెలకువలను తెలియజేయడం, రచనలను ప్రోత్సహించడం

<u>సృజనాత్మక రచన-పాఠ్య ప్రణాళిక</u>

**I. వాక్యనిర్మాణ రీతులు**

1. వాక్యం – స్వరూపం, వాక్య లక్షణాలు, భేదాలు
2. విశ్వనాథ, రావిశాస్త్రి వాక్యనిర్మాణ రీతులు – సామాన్యుని జీవనవర్ణన
   ‘ పులుల సత్యాగ్రహం’ నవల (21 పుట), ‘అల్పజీవి’ నవల (మొదటి పుట)

**II. కవిత్వ నిర్మాణ రీతులు**

1. పద్యరచనా నిర్మాణం
   (“తెనుగు దనమువంటి తీయందనము లేదు ....” - తెలుగుబాల శతకం – కరుణశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి )
2. వచనకవితా నిర్మాణం
   (“నేను చూశాను నిజంగా ఆకలితో అల్లాడి మర్రిచెట్టు కింద మరణించిన ముసలివాణ్ణి....” – ఆర్తగీతం – అమృతం కురిసినరాత్రి – బాలగంగాధర తిలక్)

**III. కథానిర్మాణ రీతులు**

1, కథా నిర్మాణం – ఎత్తుగడ, నడక, ముగింపు, వస్తువు, దృష్టికోణం, పాత్రచిత్రణ మొ.వి.
2. ‘రెండుగంగలు’ – అమరావతి కథలు – సత్యం శంకరమంచి

**IV. వ్యాసరచనా రీతులు**

1. తెలుగు వ్యాసం - నిర్వచనాలు, లక్షణాలు
2. ‘మతిమరపు’ – నార్ల వేంకటేశ్వరరావు (కొత్తాపాత వ్యాస సంపుటి)

**V. మాధ్యమ రచనా రీతులు**

1. పత్రికా రచన – భాష, శైలి

2. వ్యాఖ్యాన (యాంకరింగ్) రచన – భాష, శైలి

అభ్యసనాంశాలు: జాతీయాలు, సామెతలు; లేఖారచన, కరపత్ర రచన

- **ఆధార గ్రంథాలు/వ్యాసాలు**

1. వాక్య నిర్మాణ రీతులు - 1. ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు - ఆచార్య పి. ఎస్. సుబ్రహ్మణ్యం

2. తెలుగు భాషా చరిత్ర – (సం.) ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి

3. తెలుగు వాక్యం – ఆచార్య చేకూరి రామారావు,

2. కవిత్వ నిర్మాణ రీతులు - 1. ఆచార్య కోవెల సంపత్కుమార

2. కవిత్వ నిర్మాణ పద్ధతులు – జి. లక్ష్మీనరసయ్య

3. కథా నిర్మాణ రీతులు - 1. తెలుగు కథానిక – స్వరూప స్వభావాలు – పోరంకి దక్షిణామూర్తి

2. కథాశిల్పం - వల్లంపాటి వెంకటసుబ్బయ్య, పుటలు 11-17.

4. వ్యాస నిర్మాణ రీతులు - 1. తెలుగు వ్యాస పరిణామం – ఆచార్య కొలకలూరి ఇనాక్

5. మాధ్యమ రచనా రీతులు 1. మాధ్యమాలకు రచన (పుటలు 9-12)- డా॥ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయ ప్రచురణ

2. మాధ్యమాలకు రచన (పుటలు 67-74)- డా॥ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయ ప్రచురణ

3. తెలుగు మౌలికాంశాలు(పుటలు 59-69)-డా॥ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయ ప్రచురణ

4. మాధ్యమాలకు రచన (పుటలు 3-10)- డా॥ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయ ప్రచురణ

5. మాధ్యమాలకు రచన (పుటలు 141-148)-డా॥ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయ ప్రచురణ

6. మాధ్యమాలకు రచన (పుటలు 141-148)

7. మాధ్యమాలకు రచన (పుటలు 178-181)-డా॥ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయ ప్రచురణ

8.మాధ్యమాలకు రచన (పుటలు 153 -160)- డా॥ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయ ప్రచురణ

9. తెలుగు జర్నలిజం - డా॥ బూదరాజు రాధాకృష్ణ

కొత్తాపాత, నార్ల వెంకటేశ్వరరావు వ్యాస సంపుటి

- <u>సూచించబడిన సహపాఠ్య కార్యక్రమాలు</u>

1. భాషాంశాలపై, వాక్య నిర్మాణంపై అసైన్మెంట్లు రాయించడం, పత్రికల్లోని సాహిత్య/భాషాంశాలను సేకరింపజేయడం.
2. విద్యార్థులచేత తెలుగు భాష సాహిత్యాలపై ప్రసంగ వ్యాసం రచింపజేయడం (సెమినార్, అసైన్మెంట్)
3. వ్యాసరచన, లేఖారచన, స్వీయ కవితలు(పద్యం,వచనం), కథలు రాయించి తరగతిలో చదివింపచేయడం
4. వివిధ కార్యక్రమాల్లో విద్యార్థులచేత సదస్సు నిర్వహణ, వ్యాఖ్యానం (యాంకరింగ్) చేయించడం.
5. సమకాలీన భాషాసమస్యలపై / ఉద్యమాలపై/సాంఘిక సమస్యలపై 'బృందచర్చ' (Group Discussion)
6. తెలుగుభాషా దినోత్సవం/అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం మొదలైన రోజుల్లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులచేత నిర్వహింపజేయడం, వాటిపై సమీక్షలు/పత్రికా ప్రకటనలు రాయించడం.
7. సమకాలీన సంఘటనలపై సామాజిక మాధ్యమాల్లో/ టి.వి.ల్లో జరిగే చర్చలను నమోదు చేసి సంకలనం చేయడం.
8. సాంస్కృతిక / చారిత్రక ప్రాశస్త్యం కలిగిన కట్టడాలు, దేవాలయాలు, కళానిలయాలను 'బృందపర్యటన/ క్షేత్ర పర్యటన' ద్వారా విద్యార్థులచేత సందర్శింపజేయడం.

- <u>అభ్యసన ఫలితాలు</u>

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. తెలుగు సాహిత్య అభ్యసన ద్వారా నేర్చుకున్న నైపుణ్యాలను, సృజనాత్మక నైపుణ్యాలుగా మార్చుకోగలరు. విద్యార్థులు భాషాతత్వాన్ని, భాష యొక్క ఆవశ్యకతను, భాష యొక్క ప్రాధాన్యాన్ని గుర్తిస్తారు. మనిషి వ్యక్తిగత జీవనానికి, సామాజిక వ్యవస్థ పటిష్టతకు భాష ప్రధానమని తెలుసుకుంటారు. తెలుగుభాషలోని కీలకాంశమైన, వాక్యాల ప్రాధాన్యాన్ని గుర్తిస్తూ వాగ్రూప, లిఖితరూప వ్యక్తీకరణ ద్వారా భాషానైపుణ్యాలను మెరుగుపరచుకోగలరు.
2. స్వీయ కవిత్వం (పద్యం,వచనం), కథలు రచించగలరు
3. సృజన రంగం, ప్రసార మాధ్యమ రంగాల్లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోగలరు.
4. భాషానైపుణ్యాలను అలవరచుకోవడంతోపాటు వినియోగించడం నేర్చుకుంటారు. భాషణానైపుణ్యాలను సృజనాత్మక రూపంలో వ్యక్తీకరించగలరు. మంచి వ్యాస రచనా నైపుణ్యాలను పెంపొందించుకోగలరు.
5. సాంకేతికత రంగంలో తెలుగు ప్రాధాన్యత గురించి అవగాహన పొందగలరు.

- <u>ప్రశ్నాపత్ర నమూనా</u>

**అ-విభాగము**

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు - ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇస్తూ, మొత్తం ఎనిమిది ప్రశ్నలు ఇచ్చి, ఐదింటికి సమాధానం రాయమనాలి. ఎనిమిదవ ప్రశ్నగా లేఖారచన/కరపత్రరచన తప్పనిసరిగా ప్రశ్నగా అడగాలి . 5x4=20 మా

**ఆ - విభాగము**

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు- ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. 5x10=50 మా